# వైభవంగా శ్రీవేంకటేశ్వరుడి రథోత్సవం

**• ముగిసిన శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు**

చిగురుమామిడి: మే 05 అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలం లోని సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి ఘట్టమైన రథోత్సవం కార్యక్రమం మంగళవారం ఉదయం నాలుగు గంటల నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు,శేషం సుధీర్ చార్యులు,నవీన్ చార్యులు,సముద్రాల శ్రీనివాసచార్యులు స్వాములవారి ప్రతిమలను అందంగా అలంకరించి రథోత్సవంపై పురవీధుల గుండా డప్పు చప్పుళ్ళుతో పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య ఊరేగించారు. రథోత్సవం ముందు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రథాన్ని పురవీధుల్లో ఊరేగిస్తున్న సమయంలో స్వామివారిని దర్శించుకోవడం వల్ల శుభం కలుగుతుందని భక్తుల ప్రగాఢనమ్మకంగా భావిస్తారు. భక్తులు రథాన్ని తాడు సాయంతో లాగుతూ ఏడుకొండలవాడా.. వెంకటరమణా గోవిందా..గోవిందా అంటూ స్మరించారు. ఈ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య, కార్యక్రమం లోసర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్,ఆలయ కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత,గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్,ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులు జీల సంపత్,పూల లచ్చిరెడ్డి,గందె రాజయ్య,ఎలగందుల శారదా లక్ష్మణ్,శేషం నరసింహ చార్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో దిశా నిర్దేశం చేసిన

**• డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.**



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 05 / అక్షరం న్యూస్ – : : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బైపాస్ రోడ్డులోని కొత్త వివేరా హోటల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు జిల్లా అభివృద్ధిపై చర్చించి బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసే దిశగా దిశ నిర్దేశం చేయడం జరిగింది. సంఘటన సృజన అభియాన్ లో భాగంగా పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సమగ్రంగా విశ్లేషణ చేస్తూ జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో పార్టీ బలోపేతం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని మరింత దృఢంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని వివరించారు. పార్టీ కార్యకర్తలే పార్టీకి బలం అని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వశీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. అలాగే, సంఘటన సృజన అభియాన్ల భాగంగా పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రచార విధానాలు, యువత మరియు మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ, అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ వేముల వీరేశం , ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , మందుల సామేల్, సంఘటన సృజన అభ్యాన్' జిల్లా కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నూతి శ్రీకాంత్, వివిధ జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కో ఆప్షన్ మేంబర్‌గా ఎన్నికైన గౌలికార్ అరుణ రాజేష్



యాదాద్రి భువనగిరి జిల్లా/ యాదగిరిగుట్ట / మే 05 / అక్షరం న్యూస్ – : కో ఆప్షన్ మేంబర్ గా ఎన్నికైనగౌలికార్ అరుణ రాజేష్ కి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి , మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్, ధన్యవాదాలు తెలిపారు . పిలిస్తే పలికే ఆపద్బాంధవుడు గౌలికార్ నర్సింగ్ రాజ్ కాక కి పేరుపేరునా ధన్యవాదాలు ఆశీస్సుల తో గౌలికార్ అరుణ రాజేష్ కుటుంబ సభ్యులు తెలిపారు.

# రైతు వేదికలో జోరుగా రైతు వారోత్సవాలు





ఎమ్మెల్యే కూనంనేనితో పాటుగా పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 5( అక్షరం న్యూస్)

కొత్తగూడెం / ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొత్తగూడెంలోని రైతు వేదికలో సోమవారం రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం రెవెన్యూ గ్రామానికి ఒక సాయిల్ వాలెంటర్లను నియమించిందని వీరి ద్వారా గ్రామంలోని రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి తద్వారా వచ్చిన భూసార పరీక్ష కార్డు ద్వారా పోషక లోపాలను గుర్తించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ మరియు జీవన ఎరువుల వైపు రైతులు ఆలోచించాలని, సహజసిద్ధమైన వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని చెప్పారు. సరైన పద్ధతిలో సరైన మోతాదులో సరైన సమయంలో ఎరువులు యాజమాన్యం పాటిస్తే చాలావరకు తెగుళ్లు మరియు పురుగుల బెడద ఉండదని వివరించారు. రైతు సోదరులందరూ ఎరువుల నియంత్రణ పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని, ఇది మానవాళి మనుగడకు ఎంతో అవసరమని చెప్పారు. అవసరానికి మించి ఒకే విడతలో ఎరువుల వాడకము చేయకూడదని, విడతల వారీగా వాడడం వల్ల మొక్కలు సమతుల్యంగా పెరుగుతాయని తెలిపారు.

రైతులందరూ సమగ్ర ఎరువుల యాజమాన్యం, పోషకాల సమతుల్యత, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి సరైన యాజమాన్యం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, మాజీ సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, విద్యానగర్ ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి మరియు వివిధ శాఖలఅధికారులు,సైంటిస్టులు ,ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.




# వేసవిలో కిడ్నీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే.. ఈ సూచనలు పాటించాలి..

గతేడాది కన్నా 2026లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలతో వేసవి ఉండబోతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. సాధారణంగా ఈ సమయంలో ప్రజలు చల్లగా ఉండటం, నీళ్లు ఎక్కువగా తాగడం గురించి మాత్రమే ఆలోచిస్తారు. అయితే శరీరంలో, ముఖ్యంగా కిడ్నీలలో, కనిపించని ఆరోగ్య సంక్షోభం మెల్లగా పెరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. అంతర్జాతీయ నెఫ్రాలజీ సంఘం గణాంకాల ప్రకారం, 2023లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 788 మిలియన్ మందికి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ఉన్నట్లు అంచనా. భారత్‌లోనే 138 మిలియన్ మంది దీనితో బాధపడుతున్నారు. వేడి తీవ్రత పెరుగుతున్న కొద్దీ కిడ్నీ ఆరోగ్యం మౌనంగా దెబ్బతింటోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్చి నుంచి మే వరకు దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ రోజులు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో చెమట పట్టడం, దాహం మాత్రమే కాకుండా కిడ్నీలపై పడే ఒత్తిడిని ముందుగానే గుర్తించడం అత్యవసరమని వైద్యులు తెలియజేస్తున్నారు.

### వేడి ఎక్కువగా ఉంటే..

కిడ్నీలు శరీరంలో ద్రవ సమతుల్యతను నియంత్రించడం, వ్యర్థాలను తొలగించడం, రక్తపోటును సమతుల్యం చేయడం వంటి కీలక పనులు చేస్తాయి. కానీ అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఈ వ్యవస్థలో అంతరాయం కలుగుతుంది. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు శరీరం చల్లబడేందుకు రక్తప్రసరణను చర్మం వైపు మళ్లిస్తుంది. దీని వల్ల కిడ్నీలకు చేరే రక్తప్రవాహం తగ్గిపోతుంది. దీనిని రెనల్ హైపోపర్ఫ్యూషన్ అంటారు. ఇదే సమయంలో డీహైడ్రేషన్ కలిసివస్తే, కిడ్నీలకు ఆక్సిజన్ సరఫరా తగ్గి, విషపదార్థాలను అధికంగా ఫిల్టర్ చేయాల్సిన పరిస్థితి వస్తుంది. పరిశోధనలు సూచిస్తున్నట్లుగా, భారత్‌లో బయట పనిచేసే కార్మికుల్లో తెలియని కారణాలతో వచ్చే



కిడ్నీ వ్యాధి పెరుగుతోంది. దీని ప్రధాన కారణాలు నిరంతర వేడి ఒత్తిడి, తగినంత నీరు తీసుకోకపోవడమే అని నిపుణులు తెలియజేస్తున్నారు.

### వీరికి ప్రమాదం ఎక్కువ..

కొన్ని వర్గాల వారు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. వృద్ధులు దాహం గుర్తించే సామర్థ్యం తగ్గిపోవడం వల్ల ప్రమాదంలో ఉంటారు. రైతులు, కూలీలు, వీధి వ్యాపారులు వంటి బయట పనిచేసేవారు నేరుగా ఎండలో ఉండడం వల్ల ఎక్కువగా ప్రభావితమవుతారు. ఇప్పటికే హైపర్‌టెన్షన్, డయాబెటిస్ లేదా ప్రారంభ దశ కిడ్నీ సమస్యలు ఉన్నవారికి ఈ వేడి మరింత ప్రమాదకరం. వారి కిడ్నీలు అదనపు ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. కిడ్నీ ఒత్తిడికి సంబంధించిన లక్షణాలు చాలా సున్నితంగా ఉంటాయి. ఇవి సాధారణ వేసవి అలసటగా కనిపించవచ్చు. మూత్రం తగ్గిపోవడం, 6–12 గంటల పాటు మూత్ర విసర్జన లేకపోవడం ముఖ్య హెచ్చరిక. మూత్రం గాఢమైన రంగులో (గోధుమ లేదా కోక్ రంగు) కనిపించడం తీవ్రమైన డీహైడ్రేషన్ లేదా మసిల్ బ్రేక్‌డౌన్ సంకేతం కావచ్చు. కాళ్లు లేదా ముఖంలో అకస్మాత్తుగా వాపు రావడం కూడా కిడ్నీలు సరిగా పనిచేయడం లేదనే సూచన. అలాగే మానసిక గందరగోళం, చిరాకు, దిక్కుతోచకపోవడం వంటి లక్షణాలు ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మెదడు, కిడ్నీల పనితీరును ప్రభావితం చేస్తుంది.

### ఈ సూచనలు పాటించాలి..

ఇక వేసవిలో కిడ్నీల సంరక్షణకు చర్యలు తీసుకోవడం చాలా అవసరం. వేసవిలో కిడ్నీ రక్షణ కోసం కేవలం నీళు తాగడం సరిపోదు. సరైన హైడ్రేషన్ వ్యూహం అవసరం. దాహం వేసే వరకు వేచి ఉండకుండా తరచూ ద్రవాలు తీసుకోవాలి. ఉప్పు మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి పానీయాలు శరీరంలో కోల్పోయిన లవణాలను భర్తీ చేస్తాయి. బయట పనిచేసేవారు ప్రతి 20 నిమిషాలకు ఒక గ్లాస్ నీరు తాగడం మంచిది. వేసవిలో ఎక్కువ నీరు కలిగిన పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. పుచ్చకాయ, తర్బూజా, ద్రాక్ష వంటి పండ్లు, దోసకాయ, సొరకాయ వంటి కూరగాయలు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. అత్యధిక ప్రోటీన్ ఆహారాన్ని ఎండ ఎక్కువగా ఉన్న సమయాల్లో తగ్గించడం మంచిది. ఎందుకంటే ప్రోటీన్ మెటబాలిజం వల్ల నీటి అవసరం పెరిగి కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుంది. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లడం నివారించాలి. టీ, కాఫీ, మద్యం వంటి పానీయాలు ద్రవ నష్టం పెంచుతాయి కాబట్టి పరిమితంగా తీసుకోవాలి. శరీరం వేడెక్కినప్పుడు కాళ్లను చల్లని నీటిలో ఉంచడం వంటి చిన్న మార్పులు కూడా శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడతాయి. వాతావరణ మార్పులతో పాటు ఆరోగ్య జాగ్రత్తలు కూడా మారాలి. 45 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతల సమయంలో కిడ్నీలు సులభంగా దెబ్బతినే అవకాశం ఉంది. ఈ వేసవిలో కిడ్నీ సంరక్షణను తప్పనిసరిగా తీసుకోవాల్సిన చర్యగా భావించాలి. మూత్రాన్ని గమనించడం, నీడలో ఉండడం, సరైన హైడ్రేషన్ పాటించడం ద్వారా కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## ఒంట్లో వేడి పెరిగి చాలా ఇబ్బందిగా ఉందా.. ఈ టిప్స్ మీ కోసమే..!

ఎండాకాలం వచ్చిందంటే చాలు ఎండలు మండిపోతాయి. ఈ ఎండలవల్ల నిత్యం శరీర ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి. శరీరం డీహైడ్రేట్ అవుతుంది. దాంతో తరచూ ఒళ్లు అలసిపోయి నీరసం ఆవహిస్తుంది. ఏం చేయాలన్నా ఇబ్బందిగా ఉంటుంది. శరీరం సహకరించదు. అలాంటి పరిస్థితి రావద్దంటే శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. శరీర ఉష్ణోగ్రతలు పెరుగకుండా చూసుకోవాలి. అందుకోసం కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. మరి ఆ చిట్కాలు ఏంటో ఇప్పుడు చూద్దాం..

1. రోజూ రెండు కప్పుల తాటి బెల్లం కలిపిన నీళ్లను తాగడం ద్వారా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.
2. ప్రతి రోజూ క్రమం తప్పకుండా నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు తాగడం ద్వారా కూడా శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోయి చల్లబడుతుంది.
3. అదేవిధంగా రోజూ ఉదయం కొబ్బరి నూనె లేదా పొద్దు తిరుగుడు నూనెతో శరీరానికి మర్ధన చేసుకుని స్నానం చేయడంవల్ల కూడా ఒంట్లో వేడి తగ్గుతుంది.
4. క్రమం తప్పకుండా ఎర్ర మందారం టీ తాగడంవల్ల కూడా శరీర ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.
5. కుంకుమ పువ్వు కలిపిన పాలు తాగడం ద్వారా కూడా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.
6. అంతేగాక మెంతులను వేయించి, పొడిచేసి రోజూ గోరు వెచ్చటి నీటితో కలిపి తాగడం ద్వారా కూడా ఒంట్లో వేడిని తగ్గించుకోవచ్చు.
7. సోంపు, జీలకర్ర, ధనియాలు రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు తాగడంవల్ల కూడా ఒంట్లో వేడి తగ్గుతుంది.
8. దానిమ్మ గింజల్లో కూడా శరీరంలోని వేడిని తగ్గించే లక్షణం ఉంది. రెండు మూడు రోజులకు ఒకసారైనా దానిమ్మ గింజలు తినడం లేదా దానిమ్మ రసం తాగడంవల్ల శరీరం చల్లగా ఉంటుంది.

# భద్రకాళి ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు శ్రీకారం















## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయం ప్రారంభం.

వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / మే 5 / అక్షరం న్యూస్ –:

గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీడబ్ల్యూఎస్సీఎల్) ఆధ్వర్యంలో బల్దియా పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ మంగళవారం ప్రారంభించారు. 29వ డివిజన్ భద్రకాళి ట్యాంక్ బండ్ (పోతన రోడ్డు వైపు) వద్ద స్మార్ట్ సిటీ నిధులతో రూ.84.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ శ్రీకారం చుట్టారు. అనంతరం నగర పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు మరమ్మతులు చేసి అన్ని వసతులు కల్పించి లబ్దిదారులకు కేటాయించడం జరిగింది. వాటిని మంగళవారం ప్రారంభోత్సవం చేయడంతో పాటు గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని లబ్ధిదారులకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపి కానుకలను అందించి నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, కార్పొరేటర్ జున్ను శిభారాణి తదితరులు పాల్గొన్నారు.









# రైతు పక్షపాతిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం























**రైతు సంక్షేమమమే లక్ష్యంగా కార్యక్రమాలు.**

**రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ అమలు.**

**రాష్ట్ర స్థాయి రైతు మేళాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, మంత్రి దనసరి అనసూయ.**

వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / మే 5 /



అక్షరం న్యూస్ -: తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతిగా వ్యవహరిస్తూ రైతు సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సెన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కలతో కలసి ప్రారంభించారు. ఈ మేళాలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, సాంకేతిక స్టాళ్లను మంత్రులు సందర్శించి, రైతులతో మమేకమయ్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలపై అధికారులు అందిస్తున్న వివరాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2022 మే 6న ఇదే మైదానంలో రాహుల్ గాంధీ లక్షలాది మంది సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తరుపున రైతు డిక్లరేషన్ ప్రకటించారని అన్నారు. రైతులను నడిరోడ్డు మీద సంకెళ్లు వేసి చంటి పిల్లలతో నడిపించుకుని పోయిన ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని చెప్పారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం.. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నదని అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాలు తీసుకుంటే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల లోపే రెండు లక్షల రుణమాఫీ 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరే అని ప్రకటిస్తే ప్రజా ప్రభుత్వంలో వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో సంవత్సరానికి రూ.10,000 ఎకరానికి ఇస్తే ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో 12 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అరకొరా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకువచ్చి వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించే రైతు మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కావ్య, నగర మేయర్ సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, కుడా చైర్మన్, ఇనుగాల వెంకట్రామ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, హార్టికల్చర్ సెక్రటరీ యాస్మిన్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## రఘు శర్మ ఎమోషనల్ సెలబ్రేషన్..



ఐపీఎల్‌లో సోమవారం లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియ న్స్ మధ్య జరిగిన మ్యాచ్ ఒక అరుదైన దృశ్యానికి వేదికైంది. ముంబై ఇండియన్స్ తరపున డెబ్యూ చేసిన స్పిన్నర్ రఘు శర్మ తన మొదటి వికెట్‌ను వెరైటీగా సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అతను లక్నో బ్యాటర్ అక్షత్ రఘువంశీని అవుట్ చేసి తన కెరీర్‌లో ఫస్ట్ ఐపీఎల్ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. వికెట్ తీసిన వెంటనే రఘు తన జేబులోంచి ఒక చిన్న కాగితం తీసి స్టాండ్స్ వైపు చూపిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆ నోట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. రఘు శర్మ చూపించిన ఆ నోట్ మీద ఎంతో ఎమోషనల్ మెసేజ్ ఉంది. "రాధే రాధే.. గురుదేవుల దైవ కృప వల్ల నా 15 ఏళ్ల సుదీర్ఘమైన బాధాకరమైన నిరీక్షణ ఈరోజుతో ముగిసింది. నాకు ఈ అద్భుతమైన అవకాశం ఇచ్చిన ముంబై ఇండియన్స్ (బ్లూ అండ్ గోల్డ్) టీమ్ కు ఎప్పటికీ రుణపడి ఉంటాను. జై శ్రీరామ్" అని అందులో రాసి ఉంది. లక్నో ఇన్నింగ్స్ 13వ ఓవర్ లో రఘు తన బౌలింగ్ లోనే రిటర్న్ క్యాచ్ పట్టి అక్షత్ ను అవుట్ చేశాడు. ఈ మూమెంట్ కోసం అతను దాదాపు 15 ఏళ్లుగా కష్టపడుతున్నట్లు ఆ నోట్ ద్వారా స్పష్టమైంది. ముంబై ఫ్రాంచైజీ తనపై నమ్మకం ఉంచి ఛాన్స్ ఇవ్వడం పట్ల అతను చాలా ఎమోషనల్ అయ్యాడు. రఘు శర్మ సెలబ్రేషన్ చూస్తుంటే ఐపీఎల్ అనేది కేవలం ఆట మాత్రమే కాదు, ఎంతోమంది కల అని అర్థమవుతోంది. 15 ఏళ్ల తర్వాత అతను సాధించిన ఈ విజయం యువ క్రికెటర్లకు ఒక ఇన్స్పిరేషన్ అని చెప్పొచ్చు. మరోవైపు పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ఈ మ్యాచ్ లో బ్యాట్‌తో చెలరేగింది. రిషబ్ పంత్ నాయకత్వంలోని లక్నో టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోరు సాధించింది. వెస్టిండీస్ పవర్ హిట్టర్ నికోలస్ పూరన్ ఈ సీజన్ లో తన మొదటి హాఫ్ సెంచరీతో విరుచుకుపడ్డాడు. కేవలం 21 బంతుల్లోనే 63 పరుగులు చేసి ముంబై బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఓపెనర్ మిచెల్ మార్ష్ కూడా 44 పరుగులతో రాణించి జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చాడు. లక్నో టీమ్ కి ఇది తొమ్మిదో మ్యాచ్ కాగా, ఈసారి బ్యాటర్లు పక్కా ప్లాన్ తో గ్రౌండ్ లోకి దిగినట్లు కనిపించింది.లక్నో టీమ్ భారీ స్కోరు చేసినప్పటికీ కెప్టెన్ రిషబ్ పంత్ ఫామ్ మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఈ మ్యాచ్ లో పంత్ కేవలం 15 పరుగులు మాత్రమే చేసి అవుట్ అయ్యాడు. ఈ సీజన్ లో అతను నిలకడగా రాణించలేకపోతున్నాడు. అయితే చివర్లో ఐడెన్ మార్క్రమ్ (31 నాటౌట్), హిమ్మత్ సింగ్ (40 నాటౌట్) ధాటిగా ఆడటంతో లక్నో స్కోరు 200 దాటింది. ముంబై బౌలర్లలో రఘు శర్మ తన 4 ఓవర్ల కోటాను పూర్తి చేసి ఒక వికెట్ తీశాడు. లక్నో టీమ్ కి కేవలం నాలుగు పాయింట్లు మాత్రమే ఉన్న నేపథ్యంలో ఈ మ్యాచ్ గెలవడం వాళ్లకు చాలా ముఖ్యం.

## ఢిల్లీ మ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!



ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు ఒక బ్యాడ్ న్యూస్. టీమ్ స్టార్ ప్లేయర్, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఇంకా పూర్తిస్థాయి లో ఫిట్‌నెస్ సాధించలేదు. మంగళవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగబోయే మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయాన్ని సిఎస్‌కే బౌలింగ్ కన్సల్టెంట్ ఎరిక్ సైమన్స్ ప్రీ-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అధికారికంగా వెల్లడించాడు. ధోనీ కాఫ్ ఇంజూరీ నుంచి కోలుకుంటున్నాడని, అయితే ప్రస్తుతానికి అతను టీమ్‌తో కలిసి ఢిల్లీకి ప్రయాణించలేదని సైమన్స్ క్లారిటీ ఇచ్చాడు. ధోనీ ఎప్పుడు ఆడతాడు అనే విషయంపై అడిగిన ప్రశ్నకు సైమన్స్ ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు. ధోనీ అప్‌డేట్ ఇవ్వడం తన స్థాయికి మించిన విషయమని, అతను ప్రస్తుతం తమతో లేడు కానీ క్రమంగా కోలుకుంటున్నాడని తెలిపాడు. ఎప్పుడు సిద్ధంగా ఉండాలో అతనికి బాగా తెలుసని, సిద్ధంగా ఉన్నప్పుడు ఖచ్చితంగా బరిలోకి దిగుతాడని సైమన్స్ పేర్కొన్నాడు. ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గతేడాది మే 25న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత అతను మళ్ళీ ఐపీఎల్ గ్రౌండ్ లో కనిపించలేదు. ధోనీ రాక కోసం కోట్లాది మంది ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అతను గ్రౌండ్ లోకి అడుగుపెడితే ఆ జోష్ వేరే లెవల్ లో ఉంటుంది. ఢిల్లీతో జరిగే ఈ మ్యాచ్ సిఎస్‌కే కి చాలా కీలకం కానుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సిఎస్‌కే ఆరో స్థానంలో ఉంది. ఆడిన తొమ్మిది మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలు మాత్రమే అందుకుంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన మ్యాచుల్లో కనీసం నాలుగు విజయాలు సాధించాల్సి ఉంటుంది. ఇలాంటి టఫ్ సిట్యువేషన్ లో ధోనీ లేకపోవడం జట్టుకు ఒక లోటు అని చెప్పాలి. అయితే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మళ్ళీ ఫామ్‌లోకి రావడం టీమ్ కు పెద్ద రిలీఫ్ ఇచ్చింది. గత రెండు మ్యాచుల్లో అతను 74, 67 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ముందుండి నడిపిస్తున్నాడు.కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ బ్యాటింగ్ స్టైల్ పై ఎరిక్ సైమన్స్ ప్రశంసల వర్షం కురిపించాడు. బ్యాటింగ్ మధ్య లో తాను చాలా ఏకాంతగా, తపస్సు చేసినట్లు ఆడతాడని, చాలా ప్రశాంతంగా కనిపిస్తూనే వికెట్లు కష్టంగా ఉన్నప్పుడు పోరాడుతాడని పేర్కొన్నాడు. మంచి వికెట్ల మీదే కాకుండా కష్టమైన పిచ్ లపై పరుగులు చేయడమే ఒక క్వాలిటీ బ్యాటర్ లక్షణమని, అతను కేవలం 22 బంతుల్లో 50 పరుగులు చేసినా సరే ఎవరూ నోటీస్ చేయలేనంత క్లీన్ గా అతని ఆట ఉంటుందని పేర్కొన్నాడు..

# ఐపీఎల్‌లో రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర..!



భారత క్రికెట్ దిగ్గజం, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ చరిత్రలో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో రోహిత్ తన బ్యాటింగ్‌తో విరుచుకుపడటమే కాకుండా, అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం ఈ రికార్డు రేసు ఆసక్తికరంగా మారింది.సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ రోహిత్ శర్మకు ఐపీఎల్ కెరీర్‌లో 277వ మ్యాచ్. ఈ మ్యాచ్‌తో ఆయన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (276 మ్యాచ్‌లు) రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ రికార్డుకు రోహిత్ కేవలం ఒక్క అడుగు దూరంలోనే ఉండటం విశేషం.ముంబై ఇండియన్స్ తుది జట్టులోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ, తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. కేవలం 44 బంతుల్లోనే 84 పరుగులు సాధించి ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఇందులో 7 కళ్లు చెదిరే సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. 190.91 స్ట్రైక్ రేట్‌తో రోహిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ వంఖడే ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తన ట్రేడ్‌మార్క్ పుల్ షాట్లు, రిస్ట్ ఫ్లిక్స్‌తో స్టేడియంను హోరెత్తించాడు.ప్రస్తుతం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, ఆయన ఈ సీజన్‌లో పిక్క కండరాల గాయం కారణంగా ఇంకా బరిలోకి దిగలేదు. ఇదే తరుణంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు వరుసగా మ్యాచ్‌లు ఆడుతుండటంతో, త్వరలోనే ధోనీని వెనక్కి నెట్టి వీరిద్దరూ అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. 39 ఏళ్ల వయసులోనూ రోహిత్ చూపుతున్న ఫిట్‌నెస్, ఫామ్ చూస్తుంటే, ఆయన మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోరు సాధించింది. వెస్టిండీస్ స్టార్ నికోలస్ పూరన్ కేవలం 21 బంతుల్లో 63 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు ఊపునిచ్చాడు. ఆస్ట్రేలియా ఓపెనర్ మిచెల్ మార్ష్ 44 పరుగులు జోడించాడు. అయితే, ముంబై బౌలర్ కోర్బిన్ బాష్ ఒకే ఓవర్లో వీరిద్దరినీ అవుట్ చేసి బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ఐడెన్ మార్క్రమ్ (31 నాటౌట్), హిమ్మత్ సింగ్ (40 నాటౌట్) రాణించడంతో లక్నో గౌరవప్రదమైన స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ అందించిన మెరుపు ఆరంభంతో ముంబై విజయం సులువైంది. సూర్యకుమార్ యాదవ్ (12), తిలక్ వర్మ (11) తక్కువ పరుగులకే వెనుదిరిగినప్పటికీ.. నమన్ ధీర్ (23), విల్ జాక్స్ (10 నాటౌట్) సమయోచితంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు. విల్ జాక్స్ సిక్సర్‌తో మ్యాచ్ ముగించడం విశేషం. అభిమానులకు కంటి నిండా వినోదాన్ని పంచుతోంది. రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం ముంబై ఇండియన్స్‌కు కొండంత బలాన్ని ఇస్తుండగా, తదుపరి మ్యాచ్‌లలో ఆయన ధోనీ రికార్డును ఎప్పుడు దాటుతారోనని క్రికెట్ లోకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.



# ఐదో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులో చెన్నై..!

### ఢిల్లీ కోటలో చెలరేగిన శాంసన్, కార్తిక్..

ప్లే ఆఫ్స్ రేసు ఉత్కంఠ రేపుతుండగా చెన్నై సూపర్ కింగ్స్ కీలక విజయంతో రేసులోకొచ్చింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన సీఎస్కే అలవోకగా ఢిల్లీ క్యాపిట్స్‌ను మట్టికరిపించింది. 156 పరుగులు ఛేదనలో సంజూ శాంసన్(87 నాటౌట్) అర్ధ శతకంతో విరుచుకుపడగా.. కార్తిక్ శర్మ(41 నాటౌట్) మెరుపులతో జయభేరి మోగించింది. ఐదో విజయంతో నాకౌట్ ఆశల్ని సజీవంగా ఉంచుకుంది చెన్నై. దాంతో, సొంతగడ్డపై గెలిచి పది పాయింట్లు సాధించాలనుకున్న ఢిల్లీకి చుక్కెదురైంది.

ఐపీఎల్ -19 లీగ్ దశలో ఆలస్యంగా పుంజుకున్న చెన్నై సూపర్ కింగ్స్ మరో విజయం నమోదు చేసింది. మంగళవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తగా ఓడించింది. తొలుత బౌలర్ల కృషితో ఆతిథ్య జట్టును పరిమితం చేసిన సీఎస్కే.. ఛేదనలో త్వరగానే రెండు వికెట్ల పడినా ఒత్తిడికి లోనవ్వలేదు. శాంసన్(87 నాటౌట్) సూపర్ హాఫ్ సెంచరీకి, కార్తిక్ శర్మ(41 నాటౌట్) సహకారం తోడవ్వగా వికెట్ల తేడాతో సీఎస్కే గెలుపొందింది.



ఛేదనలో ఫామ్‌లో ఉన్న రుతురాజ్ గైక్వాడ్(6)ను ఎంగిడి ఔట్ చేసి షాకిచ్చినా.. ఉర్విల్ పటేల్(17) రెండు సిక్సర్లతో ప్రమాదకరంగా కనిపించాడు. కానీ, అతడిని అక్షర్ వెనక్కి పంపగా సంజూ శాంసన్(87), కార్తిక్ శర్మ(41 నాటౌట్)లు నింపాదిగా ఆడుతూ.. పదో ఓవర్ నుంచి గేర్ మార్చారు. కుల్దీప్ వేసిన 12వ ఓవర్లో 6, 6, 4 బాదిన సంజూ 32 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నాడు. అనంతరం స్టార్క్‌ను ఉతికేస్తూ రెండు ఫోర్లు కొట్టడంతో చెన్నై స్కోర్ వంద దాటింది. హాఫ్ సెంచరీ తర్వాత మరింత రెచ్చిపోయిన సంజూ .. నటరాజన్ ఓవర్లో వరుసగా 6, 6, 4 తో విజయాన్ని మరింత తేలిక చేశాడు. 18వ ఓవర్లో కార్తిక్ వరసగా సిక్స్, ఫోర్ కొట్టడంతో చెన్నై 8 వికెట్ల తేడాతో ఢిల్లీని ఓడించింది.



### ఆదుకున్న రిజ్వీ, స్టబ్స్

ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు మరోసారి తడబడ్డారు. ఆర్సీబీపై 75 పరుగులకే ఆలౌట్ నుంచి పాఠాలు నేర్వకపోవడం ఆ జట్టును ఆదిలోనే కష్టాల్లో పడేసింది. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో 69కే ఐదు వికెట్లు పడిన వేళ ఇంప్యాక్ట్ సబ్ సమీర్ రిజ్వీ(40 నాటౌట్), స్టబ్స్(38) ఆదుకున్నారు. ఆఖర్లో అశుతోష్ శర్మ(14) రెండు సిక్సర్లతో స్కోర్ దాటించాడు. చివరి బంతికి రిజ్వీ సిక్సర్ బాదగా ఢిల్లీ ప్రత్యర్థికి 156 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

# బుమ్రా వరుస వైఫల్యాలు

2026 ఐపీఎల్? సీజన్ ముంబయి ఇండియన్స్? స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు పెద్దగా కలిసి రావడం లేదు. ముప్పావు వంతు సీజన్? ముగిసనా ఇప్పటిదాకా అతడి నుంచి ఆశించిన రేంజ్ పర్ఫార్మెన్స్ రాలేదు. ప్రపంచంలోనే టాప్ క్లాస్ బౌలరైన బుమ్రా ఇలా వరుసగా విఫలమవుతుండడంపై అభిమానులు కూడా ఆందోళన చెందుతున్నారు. అసలు అతడికి ఏమైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఫిట్?నెస్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా ఇలా బౌలింగ్ చేయడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ దీనిపై స్పందించాడు. బుమ్రా ఈ సీజన్?లో విఫలమవుతుండానికి గల కారణాలు వెల్లడించాడు.బుమ్రా ప్రయత్నంలో ఎలాంటి లోపం లేదని గావస్కర్ అన్నాడు. అతడు ప్రతీ మ్యాచ్?లో ముందు వికెట్లు పడగొట్టడానికే కృషి చేస్తున్నాడని అన్నాడు. అయితే అతను మరీ ఎక్కువగా ప్రయత్నించడం వల్ల తన నేచురాలిటీని కోల్పోతున్నాడని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు తాజాగా ఐపీఎల్ ఓటీటీ పార్ట్?నర్? జియోస్టార్?లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. "బుమ్రా తన అత్యుత్తమ ప్రదర్శననే ఇస్తున్నాడు. కానీ, అతడు మరీ ఎక్కువ అదనపు ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. అతడు వికెట్లు తీసే అవకాశాలను సృష్టిస్తున్నాడు. కానీ అతడికి కలిసిరావట్లేదు. ముఖ్యంగా బుమ్రాలో బౌలింగ్ వేగం కూడా తగ్గింది. అతడు 'స్లో బాల్' కు స్పెషలిస్ట్. అయితే స్లో బంతులు సంధించనప్పుడు లెంగ్త్ కాస్త మరీ ముందుకు పడుతోంది. ఇదివరకు బుమ్రా లైన్ అండ్ లెంగ్త్ సరిగ్గా ఉండేది" "ఇప్పుడు బంతి లెగ్ స్టంప్ వైపునకు జరుగుతోంది. సాధారణంగా బుమ్రా నో బాల్ వేయడు. కానీ ఈ సీజన్‌లో అతను ఇప్పటికే దాదాపు ఏడు నో బాల్స్ వేశాడు. బుమ్రా చేస్తున్న ప్రయోగాలు అతని లయను దెబ్బతీస్తున్నాయి. దీంతో కీలక దశలో అతడు ప్రభావం చూపించలేకపోతున్నాడు. చిన్న విషయాలను కూడా మరీ సంక్లిష్టంగా మారుస్తున్నాడు. అదే అతడికి నష్టం కలిగిస్తోంది. అందుకే బుమ్రా మళ్లీ తన బేసిక్స్?కు తిరిగి వెళ్లాలి. కొత్త విషయాలను ప్రయత్నించడం అతని లయపై ప్రభావం చూపుతోంది. పైగా అదృష్టం కలిసిరావట్లేదు" అని గావస్కర్ అన్నాడు. బుమ్రాకు కొంత విశ్రాంతినివ్వాలని భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అన్నాడు. "బుమ్రా విషయంలో యాజమాన్యం ఆలోచించాలి. అతడు 100 శాతం శారీరకంగా ఫిట్?గా ఉన్నాడా? అని అతడితో కూర్చొని చర్చించాలి. ఒకవేళ ఫిట్?గా లేదని భావిస్తే 'ఒకట్రెండు మ్యాచ్?లు విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారా?' అని అడగాలి కూడా. శారీరకంగా, మానసికంగా తనను తానుగా కమ్?బ్యాక్ ఇవ్వడానికి బుమ్రా కొంతకాలం ఆటకు దూరంగా ఉంటే ప్రయోజనం కలుగవచ్చు" అని సంజయ్ బంగర్ పేర్కొన్నాడు. ప్రస్తుత సీజన్?లో బుమ్రా 10 మ్యాచ్‌ల్లో ఆడాడు. ఇందులో 37 ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా 8.89 ఎకానమీతో 329 పరుగులు ఇచ్చుకున్నాడు. కేవలం మూడే వికెట్లు పడగొట్టాడు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్?లోనూ నాలుగు ఓవర్లలో 45 పరుగులు ఇచ్చాడు. ఇందులో ఏకంగా మూడు వైడ్లు, మూడు నో బాల్స్ వేశాడు. ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609